మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

## పేద కుటుంబాలకు ఆసరా



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 41 శనివారం 12 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

# అది అవాస్తవం

- నేను తెదేపాను వీడి వైకాపా గూటికి వెళ్తున్నానన్నది మీడియా సృష్టి
- తెదేపాను వీడే ప్రసక్తే...లేదు
- అనారోగ్య కారణాలతోనే మహానాడు,అసెంబ్లీకి వెళ్లలేక పోయాను
- హైకమాండ్ కు చెప్పా
- గతంలోనే కేంద్ర మంత్రిగా పని చేసిన నేను మంత్రి పదవిని ఆశించడంలో..తప్పేంటి ?
- బుగ్గన నియోజకవర్గ సమస్యలను పరిష్కరించి ఉంటే..ప్రజలు నన్నెందుకు ఎమ్మెల్యేగా గెలిపిస్తారు ?
- ఫుల్ క్లారిటీ ఇచ్చిన నంద్యాల జిల్లా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : గత రెండు రోజులుగా కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో హల్ ఛల్ చేసిన.. ప్రచారానికి తెర పడింది. మాజీ కేంద్ర సహాయ మంత్రి, ప్రస్తుత డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెదేపా ను వీడి, వైకాపా గూటికి వెళ్లనున్నారంటూ.. జోరు గా ప్రచారం సాగింది. ఇది రెండు జిల్లాల్లోనూ తీవ్ర సంచలనాన్ని సృష్టించింది. అయితే...



ఇదే విషయమై శుక్రవారం ఎమ్మెల్యే కోట్ల ఫుల్ క్లారిటీ నిచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీ నుంచి తెదేపాలోకి వచ్చానని, వైకాపాలో చేరుతున్నానని సాగుతోన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన ఖరాఖండీగా తేల్చి చెప్పారు. అదంతా కేవలం మీడియా సృష్టేనన్నారు. గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో, అంటే తనకు శస్త్రచికిత్స అయిన నేపథ్యంలోనే తాను మహానాడు, అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేకపోయానని, ఈ విషయాన్ని పార్టీ హైకమాండ్ కు సైతం చెప్పానన్నారు. వైద్యుల సూచన మేరకే తాను మెట్లెక్కలేని పరిస్థితుల్లో ఆ,యా కార్యక్రమాలకు వెళ్లలేక పోయానన్నారు. కొంత ఆరోగ్యం ప్రస్తుతం సహకరిస్తున్న నేపథ్యంలో ప్రజల కోసం ప్రభుత్వ కార్యక్రమాల్లో తాను పాల్గొంటున్నానన్నారు. తాను తెదేపాకు పూర్తి విధేయుడిగా ఉంటానన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోందని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత, తదితర అన్ని సంక్షేమ కార్యక్రమాలు కొనసాగనున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ప్రజానురంజకమైన

2 లో..

## అరుదైన ఘనత

# సాధించిన ప్రధాని






- 17 విదేశీ పార్లమెంట్లలో మోదీ ప్రసంగం
- భారత్‌లో చీతాలు క్షేమంగా ఉన్నాయన్న ప్రధాని
- దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి లేదని కాంగ్రెస్ విమర్శ

మన గళం, న్యూఢిల్లీ : 8 రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించారు ప్రధాని. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించిన మోదీ.. మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. ఈ పర్యటనలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు ఆయన. ఎక్కువ విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించిన భారత ప్రధానిగా

2 లో..





## మనదేశానికి బలమైన

# ఆర్థిక వనరు జనాభానే

- మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు
- అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం
- జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మన గళం, అమరావతి : భారతదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశం అంటే మనుషులోయ్' అని గురజాడ అప్పారావు చెప్పారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. ఆయన స్ఫూర్తిని అర్థం చేసుకుని మనం ముందుకెళ్లాలని సూచించారు. ఏపీ సచివాలయంలో ఇవాళ (జులై 11, శుక్రవారం) ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఏపీలో జనాభా పెరుగుదలపై ఫోకస్ చేశామని చెప్పుకొ

2 లో..



## హిందీ నేర్చుకోవడానికి

# ఇబ్బంది ఏంటి?

- హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు
- హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హిందీ దేశ భాష అని వెల్లడి
- హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ

మన గళం, హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో





2 లో..

# అవినీతి అధికారులే టార్గెట్

- నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది
- విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్..



మన గళం, తిరుపతి జిల్లాలో నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది. విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్.. కరప్షన్ ఆఫీసర్ టార్గెట్‌గా వ్యూహం పన్నారు. నలుగురు ముఠాగా ఏర్పడి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను టార్గెట్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎంచుకొని కథ నడిపించే ప్రయత్నం చేశారు.

2లో..

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై

# హోంమంత్రి వార్నింగ్

- పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలి
- పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

మన గళం, అనకాపల్లి జిల్లా: సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని



2 లో..

## కళాశాలలో విద్యార్థినులపై

# లైంగిక వేధింపులు

- బీఎస్సీ, డిప్లొమా చదువుతున్న విద్యార్థినులపై సిబ్బంది వేధింపులు
- అంతర్గత కమిటీ ద్వారా విచారణ చేయించిన ప్రిన్సిపల్
- తమ బాధలు చెప్పుకున్న 50 మంది విద్యార్థినులు
- తమను ఎవరూ ఏమీ చేయలేరని సిబ్బంది బెదిరింపులు

మన గళం, కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలలో విద్యార్థినులపై కొందరు సిబ్బంది లైంగిక వేధింపులకు పాల్పడుతున్న విషయం వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. బీఎస్సీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సులు

2 లో..



# అది అవాస్తవం

పాలనను కొనసాగిస్తోందన్నారు. మంత్రి పదవిని గెలిచిన ప్రతి ఎమ్మెల్యే ఆశిస్తారని, అయినా..తాను గతంలోనే కేంద్ర సహాయ మంత్రిగా పని చేశానని, ఆశించడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. పార్టీ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇచ్చినా, ఇవ్వకపోయినా..తాను తెదేపాలోనే ఉంటానని స్పష్టం చేశారు. మాజీ మంత్రి బుగ్గన నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుని ఉంటే డోన్ నియోజకవర్గ ప్రజలు తనను ఎందుకు ఎమ్మెల్యేగా గెలిపిస్తారన్నారు. మాజీ మంత్రి బుగ్గన పెండింగ్ లో ఉంచిన సమస్యలను తాము క్లియర్ చేస్తామన్నారు. భవిష్యత్తులోనూ రానున్నది కూటమి ప్రభుత్వమేనని, తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి తాను కంకణబద్ధుడనై ఉంటానని ఆయన చెప్పారు. దీంతో గత రెండు రోజులుగా సాగిన ప్రచారానికి అసాంతం తెరపడినట్లయింది.

# అమాయక ప్రజలే వారి టార్గెట్



మన గళం, హైదరాబాద్ : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం మన్నెగూడ సమీపంలోని సీత్ల తండాకు చెందిన అంగోతు లచ్చు ఉపాధి కోసం సూర్యాపేటకు పదేళ్ల క్రితం వచ్చాడు. సూర్యాపేటలోని చర్చి కాంపౌండ్‌లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మే 19న అమెరికా నుంచి మాట్లాడుతున్నానని చెప్పుకున్న ఓ మహిళ లచ్చు నాయక్‌కు ఫోన్ చేసింది. చర్చికి వెళ్లే అలవాటున్న లచ్చు కుటుంబానికి తమ మిషనరీ తరపున "బహుమానం" పంపిస్తున్నామని నమ్మబలికింది. కలలో కూడా ఊహించని బహుమతి వస్తుందని తెలవడంతో లచ్చు ఆశలకు రెక్కలొచ్చాయి. బహుమతి వస్తుందని సంబురపడుతుండగానే మరుసటి రోజు, ఢిల్లీ నుంచి మాట్లాడుతున్నామని అమెరికా నుంచి వచ్చిన బహుమానం పొందాలంటే ఎయిర్‌పోర్టులో రూ. 20 వేలు చెల్లించాలని బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను మరో కేటుగాడు ఇచ్చాడు. దీంతో ఇది నిజమేనని నమ్మిన లచ్చు .. ఉన్న కొద్దిపాటి డబ్బును వారి ఖాతాలో వేశాడు. లచ్చు తమ వలలో చిక్కాడని భావించిన సైబర్ గ్యాంగ్ ఆ తర్వాత అసలు నాటకం మొదలెట్టారు. గిఫ్ట్ ప్యాక్‌లో ఏకంగా రూ. కోటి విలువైన డాలర్లు ఉన్నాయని, వాటిని భారత కరెన్సీలోకి మార్చాలంటే రూ. లక్ష ఖర్చవుతుందని చెప్పారు. కోటి రూపాయల విలువైన డాలర్లు వస్తున్నాయనే ఆశతో లచ్చు అప్పు చేసి మరి ఆ లక్ష రూపాయలనూ మోసగాళ్ల ఖాతాలో జమ చేశాడు. కానీ ఇక్కడితో ఆ గ్యాంగ్ ఆగకుండా జూన్ 4న మరోసారి ఫోన్ చేసి గిఫ్ట్ ప్యాక్‌కు ఇన్‌కమ్ ట్యాక్స్, బీమా చెల్లించాలని దీనికి రూ. 3.35 లక్షలు అవుతుందని నమ్మించారు. కోటి డాలర్ల ముందు ఇదెంత అనుకోని ఏమీ ఆలోచించకుండా లచ్చు కుటుంబం సమీప బంధువుల బంగారు నగలను తాకట్టు పెట్టి మరీ ఆ మొత్తాన్ని వారి ఖాతాలో వేశాడు. మొత్తంగా రూ. 4.45 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు.

# అరుదైన ఘనత సాధించిన ప్రధాని

నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 17 విదేశీ పార్లమెంట్లలో మోదీ ప్రసంగించారు. తాజా పర్యటనలో నమీబియా, ట్రినిడాడ్, ఘనాలో ప్రసంగించారు ప్రధాని మోదీ. నమీబియా పార్లమెంట్ ఉమ్మడి సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో చీతాలు క్షేమంగా ఉన్నాయన్నారు ప్రధాని మోదీ. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరపున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీనే ఆ సంఖ్యను చేరుకోవడం గమనార్హం. అయితే దీనిపై భాజపా హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ నుంచి మాత్రం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్-టొబాగో, నమీబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పలు పురస్కారాలు అందుకున్నారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది.

# అవినీతి అధికారులే టార్గెట్

ఏలూరుకు చెందిన కాశి విశ్వేశ్వరయ్య, తిరుపతికి చెందిన నరేంద్ర తోపాటు తెలంగాణకు చెందిన సంతోష్, సంశుద్దీన్‌లు ఫేక్ విజిలెన్స్ అధికారులమంటూ ముఠాగా ఏర్పడి దందా కొనసాగించారు. ఇందులో భాగంగానే గాజుల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భూపతి అనే వీఆర్‌ఓను టార్గెట్ చేశారు. వడమాలపేట మండలం ఎస్వీపురం వీఆర్వోగా పనిచేస్తున్న భూపతిని బ్లాక్ మెయిల్ చేశారు. గాజుల మండలంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న భూపతి ఇంటికి వచ్చి హడావుడి చేసిన ముఠా రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఏసీబీకి రిపోర్టు పంపబోతున్నామని బెదిరించింది. ఆరెస్ట్ చేస్తున్నామంటూ తుపాకీతో బెదిరించారు.

గత నెల 28న ఉదయం 6గంటలకే భూపతి ఇంటికి చేరుకున్న ముఠా.. అతడిపై బెదరింపులకు పాల్పడింది. వచ్చింది అధికారులని నమ్మిన వీఆర్వో భూపతి అరెస్ట్ చేస్తారని భయపడి అడిగినంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే రూ .5 లక్షలు డిమాండ్ చేసిన గ్యాంగ్‌కు రూ.1.50 లక్షల నగదు ఇచ్చి పంపించాడు. మిగిలిన డబ్బు ఇచ్చేందుకు కొంత సమయం కావాలని కోరాడు. ఆ తర్వాత డబ్బు కోసం ముఠా సభ్యులు పదేపదే ఫోన్లు చేయడంతో భూపతికి అనుమానం వచ్చింది. ఈ మేరకు ఈ నెల 5న గాజులమండ్యం పోలీసులను ఆశ్రయించాడు. భూపతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ముఠాపై కన్నేశారు. కదలికలను కనిపెట్టారు. అసలు అధికారులు కాదని ఫేక్ టీంగా గుర్తించి.. తూకివాకం వద్ద నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 1.26 లక్షల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# మనదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే

మొదటి పేజీ తరువాయి

చ్చారు. గతంలో ఇద్దరు పిల్లల కంటే.. ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేదనే చట్టం తెచ్చానని గుర్తుచేశారు. ఈరోజు తానే జనాభా పెరుగుదలను సమర్థిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఇప్పుడు ఏ దేశంలో జనం ఉంటే వారికే ఎక్కువ గౌరవం దక్కుతోందని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ప్రపంచంలో ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశమని.. మన దేశంలో సుమారు 143 కోట్లమంది ఉండగా.. చైనా జనాభా 130 కోట్లని తెలిపారు. ప్రపంచంలో పాపులేషన్ పడిపోతోందని పేర్కొన్నారు. అమెరికాలో ఫెర్టిలిటీ రేటు 1.62 మాత్రమేనని 2.1 ఫెర్టిలిటీ రేటు ఉంటే రీప్లేస్‌మెంట్ ఉంటుందని లేనిపక్షంలో రోజురోజుకూ జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బిహార్ 3.0, మేఘాలయ 2.9, వంటి రాష్ట్రాల్లో ఎక్కువ ఫెర్టిలిటీ రేటు ఉందని తెలిపారు. అలాగే ఏపీలో అది 1.7కి చేరుకుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

'రాబోయే రోజుల్లో లోక్‌సభ సీట్లు పెరుగుతాయి. దక్షిణాదిలో జనాభా పెరగక పోవడంతో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని అంటున్నారు. జనాభా నియంత్రణ చేయాలంటే అమ్మాయిలు చదువుకోవాలి. ఆర్థిక స్థితిగతులు పెంచే ప్రయత్నం మా ప్రభుత్వం చేస్తోంది. మనిషిని రీప్లేస్ చేసేది భవిష్యత్తులో కూడా ఏదీ రాదు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం అయ్యాక తనకు చాలా సమస్యలు ఉన్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నాది. మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇచ్చేవాళ్లం. అప్పట్లో పీపీపీ మోడల్‌లో ఎన్నో ఏర్పాటు చేశాం. 17శాతం హైదరాబాద్ ఆదాయానికి ఎయిర్‌పోర్టు కారణం. అప్పట్లో వరుసగా నాకు అవకాశం ఇచ్చారు. అందుకే హైదరాబాద్ అభివృద్ధి చేయగలిగాం. ఏపీలో రెండోసారి జగన్ అధికారంలోకి వచ్చి.. ఉంటే ఎలా ఉండేదో ఆలోచించండి. ఎక్కువ మంది పిల్లలు ఉన్న దేశాల్లో ప్రోత్సాహకాలు. ఫ్రాన్స్‌లో చైల్డ్ అలవెన్స్ కింద ప్రత్యేక ప్యాకేజీలు. హంగేరీలో పెద్ద కుటుంబాలకు కార్ల బహుమతులు. చైనాలో ఇద్దరు పిల్లలు ఉంటే రూ.12



లక్షల ప్రభుత్వం ఆర్థిక సాయం. జనాభాలో 50 శాతం మహిళలే.. వీరు ఇంటికే పరిమితమైతే ఆర్థికంగా పైకి రాలేం. ఆర్టీసీ కండక్టర్లుగా ఆడపిల్లలను ఎంపిక చేసింది నేనే. ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరా. వచ్చేవి ఎలక్ట్రికల్ వెహికల్స్.. డ్రైవింగ్ చేయడం సులభం. ఒకప్పుడు జనాభా నియంత్రణ.. ఇప్పుడు జనాభా నిర్వహణ. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కోసం పాలసీలు తీసుకువస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?

ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



# సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై హోంమంత్రి వార్నింగ్

సూచించారు హోంమంత్రి అనిత. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. ఇవాళ శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో



ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ - టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ - టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు హోంమంత్రి అనిత. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశం చేశారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టుబడి అయిందని వెల్లడించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్ని అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు.

# కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపులు

చదువుతున్న విద్యార్థినులపై ల్యాబ్ సహాయకుడు, మరో ఉద్యోగి లైంగికంగా వేధిస్తున్నారని బాధిత విద్యార్థినులు కొందరు ఫ్యాకల్టీ వద్ద చెప్పుకుని విలపించారు. ఇదే విషయమై ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు అందడంతో ఆయన తీవ్రంగా పరిగణించి అంతర్గత కమిటీ ద్వారా విచారణ చేయించారు. మైక్రో బయాలజీ, పాథాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల్లో కొందరు సిబ్బంది తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్టు 50 మంది విద్యార్థినులు కమిటీ ముందు చెప్పారు. ఈ కమిటీ నివేదిక సమర్పించాల్సి ఉంది. విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న సిబ్బందిలో ఇద్దరు బెదిరించినట్టు కూడా తెలిసింది. తాను శాశ్వత ఉద్యోగినని, తనను ఎవరూ ఏమీ చేయలేరని ల్యాబ్ సహాయకుడు ఒకరు విద్యార్థినులను బెదిరించినట్టు కూడా సమాచారం. అంతేకాదు, కొందరు ల్యాబ్ అసిస్టెంట్లు విధులకు మద్యం తాగి వస్తున్నారని కూడా కమిటీకి తెలిపారు. అయితే, తాము ఎవరిపట్లా అసభ్యంగా ప్రవర్తించలేదని విచారణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బంది చెప్పినట్టు తెలిసింది. వేధింపుల వ్యవహారం నిజమేనని, విచారణ జరిపించామని, ఇందుకు సంబంధించిన నివేదిక రావాల్సి ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ చెప్పారు. ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# యజమానిని చంపి నగలతో పరార్

మన గళం, విజయవాడలో దారుణం జరిగింది. ఇంటి యజమానిని దారుణంగా హత్యచేసిన పని మనిషి ఆపై ఇంట్లోని బంగారం, నగలతో పరారైంది. పోలీసుల కథనం ప్రకారం.. బొద్దులూరి వెంకట రామారావు (70) తన తల్లి సరస్వతితో కలిసి మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో ఉంటున్నారు. వృద్ధురాలైన తల్లిని చూసుకునేందుకు మూడు రోజుల క్రితం అనూష అనే పనిమనిషిని పెట్టుకున్నారు. అనూష అదే ఇంట్లో వారితో కలిసి ఉంటోంది. ఈ క్రమంలో గత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రామారావు గదిలో లైట్లు వెలిగి ఉండటంతో అనుమానం వచ్చిన సరస్వతి వచ్చి చూడగా కుమారుడు అపస్మారక స్థితిలో మంచంపై పడి ఉండటంతో ఆందోళన చెందారు. మంచం మీద, రామారావుపై కారం చల్లి ఉండటాన్ని గమనించారు. పనిమనిషి అనూష కనిపించకపోవడం, బీరువా పగలగొట్టి ఉండటంతో పక్కింటి వారి సాయంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ ఉదయం ఆరు గంటల సమయంలో అనూషను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మన గళం,కర్నూలు రూరల్ : అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి తన సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎంపీ బస్తిపాటి నాగరాజు అందజేశారు. ఆస్పరి కి చెందిన సలీం భాషాకి వచ్చిన రూ. 2,15,273 చెక్కు తో పాటు హెుళగుందకి చెందిన కురువ మహాలక్ష్మి కి వచ్చిన రూ. 67,000 చెక్కును నగరంలోని తన కార్యాలయంలో ఎంపీ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు సీఎంఆర్ఎఫ్ కింద డబ్బులు రావడానికి కృషి చేసిన ఎంపీ నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుందన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శన కరపత్రాలు విడుదల




మనగళం, కర్నూలు కల్చరల్: ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూలై 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు సి క్యాంపు లో ఉన్న టీజీవి కళాక్షేత్రం (లలిత కళా సమితి) నందు జరగబోవు బుద్ధునితో నా ప్రయాణం అనే బుద్ధ అంబేద్కర్ తెలుగు నాటక ప్రదర్శన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో యస్సీ, యస్టీ, బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 20ని వెంటనే ఉపసంహరించుకోవాలి



- విద్యార్థుల జీవితాలతో చెలగాటం పద్ధతి కాదు.
- కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లక్ష్మీ నరసింహ యాదవ్

మనగళం, కర్నూలు సిటీ: విద్యార్థుల జీవితాలతో చెలగాటం పద్ధతి కాదని, జీవో నెంబర్ 20ని వెంటనే ఉపసంహరించుకోవాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉన్నత విద్యాశాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 20 ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ జీవో ప్రకారం ఇంజనీరింగ్ అడ్మిషన్లకు అర్హత పరీక్ష అయిన ఇంటర్మీడియట్ ను ఆంధ్రప్రదేశ్ లో చదివిన విద్యార్థులు మాత్రమే స్థానిక అభ్యర్థులుగా పరిగణించబడతారన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదివి ఐఐటి నీట్ వంటి పోటీ పరీక్షలు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యార్థులు ప్రధానంగా తెలంగాణలోని హైదరాబాదులోనూ రాజస్థాన్లోని కోటాలోను కర్ణాటకలోని బెంగళూరులోనూ ఇంటర్మీడియట్ పూర్తి చేశారన్నారు. ఇప్పుడు వారందరినీ స్థానికులుగా గుర్తించడం లేదని, ఇది చాలా దారుణమైన విషయమని తెలిపారు. గతంలో ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్న ఏడు సంవత్సరాల కాలంలో గరిష్టంగా నాలుగు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ లోని ఏ జిల్లాలో చదివినా స్థానికులుగా పరిగణించి ఎస్వీయు లేదా ఏయూ ప్రాంతానికి స్థానికులుగా గుర్తింపు ఉండేదన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రంలో చదివి కేవలం పోటీపరిచిన దృష్టిలో పెట్టుకొని ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు రాష్ట్రం వెలుపల చదివిన పాపానికి వారిని స్థానికులుగా గుర్తించడం లేదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 20 ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలకు చెందిన విషయాలలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు నిపుణులతో చర్చించాలని సూచించారు. రాష్ట్ర విద్యార్థులకు ఇబ్బంది కలిగించే ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని లక్ష్మీ నరసింహ యాదవ్ హెచ్చరించారు. కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గపు 16 వార్డుల ఇంచార్జ్ నంద్యాల పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ, ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఎస్ రజాక్ వలి, కేకేసి నంద్యాల జిల్లా చైర్మన్ మరియు పిసిసి మెంబర్ పఠాన్ హబీబ్, నంద్యాల జిల్లా సెక్రెటరీ హుస్సేన్, నంద్యాల జిల్లా సెక్రెటరీ వెంకట్ నాయుడు, ఓర్వకల్లు మండల అధ్యక్షుడు విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## 14న స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నా




మనగళం, కర్నూలు సిటీ: నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదానితో కుమ్మక్కు నేపథ్యంలో స్మార్ట్ మీటర్లు బిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని, దీన్నివ్యతిరేకిస్తూఈ నెల 14 న బళ్లారి చౌరస్తా దగ్గర గల విద్యుత్ సౌదా ముందు ధర్నా చేపడుతున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్ నగర నాయకులు షేక్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం 11వ వార్డు ఎర్ర బురుజు కాలనీలో నాయకుడు ఎర్ర శ్రీనివాసులు నాయకత్వంలో ఇంటింటి ప్రచారం చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు మూలంగా జరిగే నష్టాలను నాయకులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు నాగ రాజు,రాజేంద్ర బాబు, వెంకటేశ్వర్లు, కుమార్, మద్దిలేటి, ప్రకాష్, మణి, కుమార్, ఎల్లప్ప, పరశురామ్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు



- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మనగళం, కర్నూలు సిటీ: జిల్లాలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ వారి వాహనాలకే కాక పక్కవారి వాహనాలకు సైతం ప్రమాదాలు తెచ్చిపెడుతున్న మైనర్ల పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారితోపాటు వాహన యజమానులు, తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేస్తామన్నారు. మరలా ఇలాగే వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేలు జరిమానా విధిచడం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా మరలా అదే విధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు లైసెన్స్ ను జీవితాంతం రద్దు చేస్తామని హెచ్చరించారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. గత 6 నెలలో జనవరి 171 కేసులు , జరిమానా రూ. 91,485 విధించమని చెప్పారు. ఫిబ్రవరి 398 కేసులు , జరిమానా రూ. 2,12,930, మార్చి 13 కేసులు, రూ. 65,455, ఏప్రిల్ 9 కేసులు రూ. 45,315, మే 30 కేసులు , రూ. 1,51050. జూన్ 19 కేసులు రూ. 95,665 జరిమానా విధించామని జిల్లా ఎస్పీ వివరించారు.

## పేద కుటుంబాలకు ఆసరా




మనగళం, కర్నూలు సిటీ: స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్– మార్గదర్శి – బంగారు కుటుంబం కింద గోనెగండ్ల నివాసి బోయ కౌలుట్లయ్య అనే రైతు కుటుంబానికి కలెక్టర్ రూ. 2 లక్షల చెక్ ను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగు నింపేలా స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గోనెగండ్లకు చెందిన బోయ కౌలుట్లయ్య పేదరికం వల్ల ఇబ్బందులు పడుతుండడంతో బంగారు కుటుంబం గా గుర్తించి మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు ద్వారా ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. 2 లక్షల రూపాయల డబ్బుతో పాడి గేదెలను కొనుగోలు చేసి జీవన ఉపాధి కల్పించుకోవాలని కలెక్టర్ కౌలుట్లయ్యకు సూచించారు. కౌలుట్లయ్య కుటుంబానికి మార్గదర్శిగా నిలిచిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావును కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 14న ఎస్ఈ కరెంట్ ఆఫీస్ ఎదుట ధర్నా

మనగళం, కర్నూలు: స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 14వ తేదీన యస్ఈ కరెంట్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని, ప్రజలుతరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుధాకరప్ప, కల్లూరు కార్యదర్శి జె శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం నాయకులు కల్లూరు పరిధిలోని 33 వ వార్డులో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు మూలంగా కలిగే నష్టాన్ని ప్రజలకు వారు వివరించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, సుంకన్న, చిన్న రమేష్, పెద్ద రమేష్, వెంకటేష్ కుమార్, కృష్ణ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర'తో నిరక్షరాస్యతను నిర్మూలించాలి






మనగళం, కర్నూలు సిటీ : అక్షర ఆంధ్ర' ద్వారా నిరక్షరాస్యతను నిర్మూలించాలని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అక్షరాంధ్ర కార్యక్రమ నిర్వహణపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జాయింట్ కలెక్టర్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ 2029 నాటికి ఆ0ధ్రప్రదేశ్ లో 100% అక్షరాస్యత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేకముగా అక్షర ఆంధ్ర కార్యక్రమము ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా నందు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను 15 నుండి 59 సంవత్సరముల మధ్య వయస్సు గల 1,61,914 మ0ది నిరక్ష్యరాస్యులను అభ్యాసకులుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశిత షెడ్యులు ప్రకారము సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ అందరు ప్రత్యేక చొరవ తీసుకొని వయోజన విద్యా శాఖ వారికి తగు సహకారం అ0ది0చి, అక్షరాస్యత పె0పునకు కృషి చేయాలని తెలిపారు. డీఆర్డీఏ, మెప్మా, ఎంజీఎన్ఆర్ఈఎస్ శాఖలు నిరక్ష్యరాస్యులను గుర్తించి, మ్యాచింగ్ - బ్యాచింగ్ నిర్వహించాలన్నారు. వాలంటీర్ లను ఎంపిక చేసి, ఒక్క వాలంటీర్ ద్వారా 10 మంది నిరక్ష్యరాస్యులను నమోదు చేయించి కార్యక్రమ విజయానికి సహకరించాలని ఆదేశించారు. కార్యక్రమములో వయోజన విద్య ఉప సంచాలకులు కె.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ నాసర రెడ్డి, డి.ఆర్.డి.ఏ పి.డి వై.పి.రమణా రెడ్డి, మెప్మా పి.డి. యం.నాగశివలీల, డ్వామా పి.డి పి.వెంకటరమణయ్య, డి.పి.ఓ.,భాస్కర్, డి.డి.ఐ%డ%పి.ఆర్ కె.జయమ్మ, ఐ.సి.డి.యస్ పి.డి., నిర్మల, డిప్యూటి డి.ఈ.ఓ. రాజేంద్ర ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం

మనగళం, కర్నూలు: యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం అయ్యాయని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న విమర్శించారు. కర్నూల్ నగరంలో స్థానిక కార్మిక దర్శక భవన్ లో శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా 19వ మహాసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా నిరుద్యోగం గరిష్ట సాయికి పెరిగిందని తెలిపారు. అందులోనూ కర్నూలు జిల్లాలో రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ నిరుద్యోగం ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల ద్వారా చేపట్టిన సర్వేలో తెలిసిందని గుర్తు చేశారు. అనంతరం డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా, జిల్లా నాయకులు అంజి, నాయకులు షాహిన్, రఘువరన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నగర సమగ్రాభివృద్ధికి కృషి



- నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ

మనగళం, కర్నూలు సిటీ: నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, రహదారుల విస్తరణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, అన్యాక్రాంతమైన పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త పైపులు వేయించాలి



మనగళం, కర్నూలు సిటీ: కర్నూల్ కార్పొరేషన్ పరిధిలోని 36. 37 .41వ వార్డుల పరిధిలో వీకర్ సెక్షన్ కాలనీ మెయిన్ రోడ్డు లో ఉన్న మేన్ పైప్ లైన్ రోజు ఏదో ఒకచోట చిల్లులు పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు. జిల్లా కమిటీ సభ్యురాలు ఎన్ అలివేలమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం బృందం మెయిన్ రోడ్డును పరిశీలించారు. వారు మాట్లాడుతూ వీకర్ సెక్షన్ కాలనీలో మెయిన్ పైప్ లైన్ చిల్లులు పడి నెలల తరబడి నీళ్లు పారిపోతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. కొత్త పైప్ లైన్ నిర్మించకుండా సమస్య వచ్చిందని చెప్పినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా మరమ్మతులు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి కొత్తపైపులు వేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే ప్రభాకర్ ఎం. భాస్కర్.యస్.మబాషా, రహిమాన్, జమ్మన్న, జానీ, హుస్సేన్ వలి, శేఖర్,గుర్రప్ప అబ్దుల్లా, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్భధారణల మధ్య అంతరం అవసరం




మనగళం, కర్నూలు సిటీ: గర్భధారణల మధ్య అంతరం అవసరమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ గారి ఛాంబర్ లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11 వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవం" జరుపుకుంటామన్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం "ప్రణాళికబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం" అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా నిర్వహించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు, కౌమార గర్భాల నివారణకు కృషి చేయాలన్నారు. స్త్రీల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. పి. శాంతి కళా, జిల్లా కుష్టు, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా.ఎల్.భాస్కర్, సంచార వైద్యం నోడల్ అధికారి డా.ఏం.రఘు, జిల్లా టీకాకరణ అధికారి డా. వై.నాగ ప్రసాద్, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్ట్ అధికారి డా.మహేశ్వర ప్రసాద్, మాస్ మీడియా అధికారి పి.శ్రీనివాసులు శెట్టి, గణాంక అధికారి పి.హేమసుందరం తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు

మనగళం, కర్నూలు సిటీ: ఈగల్ టీం ఐజి శ్రీ ఆకే రవి కృష్ణ, కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం పోలీసులు రైళ్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు బోగీలలో ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేశారు. కాచిగూడ నుండి గుంటూరు కు కర్నూలు మీదుగా వెళ్లే గుంటూర్ రైలులో తనిఖీలు నిర్వహించారు. గంజాయి, మత్త పదార్థాలపై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 , స్థానిక పోలీసులు, డయల్ 112 కు తెలియజేయాలని ప్రయాణికులకు పోలీసులు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. తనిఖీలలో ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ఈగల్ టీం పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ పోలీసులు , రైల్వే ఆర్పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.






# పార్టీ మారుతున్న మాట ఆ వాస్తవం ఎమ్మెల్యే కోట్ల

మన గళండోన్ పట్టణంలోని టిడిపి పార్టీ క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను పార్టీ మారుతున్నట్లు కొన్ని చానల్లో రావడం జరిగింది. నాకు మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకోవడం వలన డాక్టర్ సలహా మేరకు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఆరోగ్యం బాగున్న తర్వాత చురుకుగా సూపర్ పాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో డోర్ టు డోర్ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి తెలుపుచున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో మరొక పథకమును ఆగస్టు 15 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం సూపర్ సిక్స్ పథకాలలో ప్రతి ఒక్క పథకమును కచ్చితంగా నెరవేరుస్తామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం 30 సంవత్సరాల అధికారం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పరిశీలకుడు చంద్రపల్లి నాగేశ్వరరావు యాదవ్, ఓం ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు



# పేదలకు రిలీఫ్ ఫండ్ అనేది ఒక వరం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి....

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక వరమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నరు. శుక్రవారము క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5 మంది లబ్ధిదారులకు 1 లక్ష 39 వేల 300 వందల రూపాయలు చెక్కుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం ప్రజలపై వారి ఆరోగ్య పట్ల ప్రేమను చూపుతున్నటు వంటి ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు గారికి ఆదోని నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పేదల ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో నియోజకవర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎప్పుడు అప్లికేషన్లు పెట్టిన వెంటనే శాంక్షన్ చేసి పేద ప్రజలకు అద్దిస్తున్నందుకు ఆదోని నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి గారిని ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా కులమతాలు పార్టీలకతీతంగా తమను సంప్రదిస్తే మీ సమస్యను ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలియజేశారు.



# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జూలై 14వ తేదీన ఆదోని కరెంటు కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

ప్రజలకు పెనుబారంగా మారుతున్న స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ ఆదోని మండలంలోని పాండవగల్లు, పెద్ద హరివాణం, సంతేకుళ్లూరు గ్రామాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ ఇప్పటికే వివిధ రకాల చార్జీల పేరుతో సుమారు 15 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసినటువంటి ఎన్డీఏ ప్రభుత్వాలు, మళ్లీ స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలను దోపిడీ చేయడానికి కుట్ర పన్నుతున్నారని, ఈ కుట్రను ప్రజలందరూ పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టడానికి కూడా వెనకాడ బోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కే పాండురంగ ఆయా గ్రామాల శాఖ కార్యదర్శిలు గోవిందు, అనీఫ్ భాష, అయ్యన్న, పరమేష్, పార్టీ సభ్యులు కృష్ణ, నర్సిరెడ్డి, తాయప్ప హనుమంత్ రెడ్డి, కొండయ్య, రామలింగప్ప, నర్సప్ప,లక్ష్మన్న, అబ్బాస్, గర్జప్ప, ఆయా గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.



# చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

మనగళం, కర్నూలు కార్పొరేషన్: కర్నూలు నగరంలో మార్పుచేర్పులకు శ్రీకారం చుట్టి చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుతామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని గార్గేయపురం, జొహరపురం ప్రాంతాల్లో డంప్ యార్డులను పరిశీలించారు. అనంతరం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ పి.విశ్వనాథతో కలిసి మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలను టెండర్ పిలిచామని, రెండు మూడు నెలల్లో నగరానికి వస్తాయని పేర్కొన్నారు. జొహరపురం, గార్గేయపురం డంప్ యార్డుల్లో లెగసి, సాలిడ్ వెస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశామన్నారు. జోహరపురం డంప్ యార్డులో చెత్త నుండి 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గార్బేజ్ ట్రాన్సపోర్ట్ సిస్టం (జిటియస్) త్వరలో తీసుకోరాబోతున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నగరం నుండి 200-220 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, కర్నూలుతో పాటు పరిసర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తా నిల్వ లేకుండా వేస్ట్ ఎనర్జీ ఎనర్జీ టెండర్ పిలవడం జరుగుతుందన్నారు. వేస్టేజ్‌తో వచ్చే సంవత్సరం 4 లక్షల టన్నుల ఎరువులను తయారు చేసి 50 మార్కెటింగ్ సంస్థల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. వేస్ట్ ఫ్యాకల్టీ, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్లాంట్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నూతనంగా తీసుకొచ్చే ఎలక్ట్రిక్ వాహనాల్లో క్లాప్ ఆటో డ్రైవర్లకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గతంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కూటమి మోసాలను ప్రజలకు వివరించాలి

మనగళం, శ్రీశైలం: ఎన్నికల ముందు కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి విమర్శించారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో "బాబు షూరిటీ ౧ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి సర్కార్ మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే... చంద్రబాబు చేసిన మోసాలు తెలుస్తాయి. బాబు మోసాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యవర్తిత్వం తో కోర్టు పెండింగ్ కేసులకు సత్వర న్యాయం



**- డోన్ సబ్ కోర్టు జడ్జి మల్లీశ్వరి**

మన గళండోన్ జాతీయ న్యాయ సంస్థ రాష్ట్ర న్యాయ సంస్థ ఆదేశాల ప్రకారం ఆయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులు మధ్యవర్తిత్వం తో ఎలాంటి ఖర్చులు లేకుండా ఇరువర్గాల పార్టీల సమక్షంలో ఎలాంటి ఖర్చులు లేకుండా సత్వర న్యాయం తమ అభీష్టం మేరకు సత్వర న్యాయం పొందవచ్చని ఎలాంటి అప్పీల్ లేదని డోన్ సబ్ కోర్టు జడ్జి మల్లీశ్వరి అన్నారు. శుక్రవారం డోన్ బార్ అసోసియేషన్, మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యం లో న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఒకవేళ మీడియేషన్ (మధ్యవర్తిత్వ0) లో ఇరు పార్టీలు సెటిల్మెంట్ చేసుకుంటే కోర్టు ఫీజులు తిరిగి పొందవచ్చని , రాజీ కుదరక పోతే తిరిగి రెగ్యులర్ కోర్టు లో కేసు నడుపుకోవచ్చన్నారు. ట్రెయిన్డ్ మధ్యవర్తిత్వ న్యాయవాది నందిపల్లె నారాయణతో పాటు ఈ కార్యక్రమంలో డోన్ బార్ అధ్యక్షులు శీలం భాస్కర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి మద్దయ్య , ట్రెసరర్ మంగమూరి శ్రీనివాస్, మహిళా ప్రతినిధి మీనిగ కుమారి సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది సరిత, ఇందిర, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో చిన్నారి మృతి

మన గళం బనగానపల్లె నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం లో దారుణం చోటుచేసుకుంది. మండలంలోని కైప గ్రామంలో కుక్కల దాడిలో నాలుగు సంవత్సరాల మధుప్రియ అనే చిన్నారి మృతి చెందింది. మధుప్రియ వీధిలో ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. చిన్నారి తల్లి స్థానికులు గమనించి కుక్కల బారి నుండి చిన్నారిని కాపాడి బనగానపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చిన్నారి మధుప్రియ చికిత్స పొందుతూ మృతి చెందడంతో తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కైప గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని పిల్లలను బయటకు పంపాలంటే భయపడుతున్నామని స్థానికులు వాపోయారు. కుక్కల బెడద నుండి అధికారులు రక్షించాలని వేడుకుంటున్నారు.



# పన్ను చెల్లింపుదారుల కోసం ఫామ్స్ విడుదల..ఇవి ఎవరు ఉపయోగిస్తారంటే

మన గళం : ఆదాయపు పన్ను శాఖ 2025-26 అసెస్‌మెంట్ ఇయర్ కోసం ఆఫ్‌లైన్ ఫామ్‌లను విడుదల చేసింది. ఈ ఫామ్‌లు వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు క్యాపిటల్ గెయిన్స్, విదేశీ ఆదాయం, వ్యాపారం, వృత్తి పరంగా ఆదాయం ఉన్నవారికి రూపొందించబడ్డాయి. ఫామ్‌లు ఇప్పటికే విడుదల కాగా, ఫామ్‌ల విడుదల తాజాగా జరిగింది.




# పారిశుద్ధ కార్యక్రమా నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చిన ఎంపీడీవో ఏసీ రాముడు

మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఎంపీడీవో ఏసీ రాముడు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రదొడ్డి, అనుగొండ, గోరంట్ల గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజలతో చర్చించి అక్కడ అవసరమైన పారిశుద్ధ కార్యక్రమా నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు ఇందులో భాగంగా ప్రజలలో ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ అటెండ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. అలాగే ఇప్పటి వర్షాకాలంలో దోమలతో మలేరియా టైఫాయిడ్ జ్వరాలు సీజన్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకునే బాధ్యత తో పాటు ప్రజలకు కూడా సహకరించాలని వారు సందర్భంగా కోరారు ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా పంచాయతీ అధికారుకు తగు సూచనలు అందించారు గోరంట్ల, అనుకొండ గ్రామంలోని అన్ని ప్రదేశాలను సందర్శించి అక్కడ ఏదైతే అవసరమో ఆ అవసరాన్ని బట్టి అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహించాలని వారు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు అదే విధంగా గోరంట్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో తనిఖీ చేసి సెంటర్లో గర్భవతులకు, బాలింతలకు, ఐదు సంవత్సరాలలో పిల్లలకు ఇచ్చేటువంటి ఆహార పదార్థాలపై సమీక్ష చేయడం జరిగింది. గోరంట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు





మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త కొమర్రాజు

తెలుగు పాఠకులలో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని గురించి వినని వారుండరు. చారిత్రక గ్రంథ రచనకు అనేక మందిని ప్రోత్సహించిన, వెలువరించిన సంస్థ అది. ఆ సంస్థకు వ్యవస్థాపకుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు. బహుభాషా పండిత్యానికి, మేథోనైశిత్యానికీ, చారిత్రక పరిశోధనకీ, పరిశీలనా దృష్టికీ ఆయన నిలువుటద్దం. యావజ్జీవితాన్ని చారిత్రక పరిశోధనకు ఆయన అంకితం చేసిన కృషీ వలుదు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877 – జూలై 12, 1923) తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త, విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన విజ్ఞానవేత్త. ఎందరో సాహితీ మూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన గొప్ప వ్యక్తులలో లక్ష్మణరావు ఒకడు. లక్ష్మణరావు సంఘ సంస్కరణాభిలాషి, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహం, భోగం మేళాల నిషేధం, అస్పృశ్యతా నివారణ, సముద్రయానం, అంతశ్శాఖా వివాహం వంటి వాటిని ప్రోత్సహించాడు. స్త్రీలలో విద్యాభివృద్ధికి తన సోదరి అచ్చమాంబతో కలసి ప్రయత్నించాడు. రాత్రిళ్ళు హరిజనులకు విద్య నేర్పే కార్యక్రమంలో పాల్గొన్నాడు. 1877 మే 18న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలలో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యను భువనగిరిలో పూర్తిచేశాడు. అక్కా బావల వద్ద నాగపూరులో ఉంటూ మరాఠీ భాషను నేర్చుకున్నాడు. 1900 సంవత్సరంలో బి.ఎ. పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఏ.లో ఉత్తీర్ణుడ య్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఆంగ్లం, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్య తను సంపాదించాడు. విద్యాభ్యాస మైనాక మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించగా, రాజా ప్రోత్సాహం వల్ల సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, ఆర్థిక సహాయాన్ని పొంది, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయ గలిగాడు. కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి వంటివారితో కలసి హైదరాబాదు లోని నాటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగృహంలో 1901 సెప్టెంబర్ 1 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమును స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగుపరచడమే ముఖ్యోద్దేశ్యంగా అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. అలాగే లక్ష్మణరావు, నాయని వేంకటరంగారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రావిచెట్టు రంగారావు వంటివారు 1906 లో హైదరాబాదులో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపించారు. తద్వారా 1906 – 1910 మధ్యకాలంలో మండలి 30 పైగా గ్రంథాలను ప్రచురించడం జరిగింది. గ్రంథాలన్నింటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు పాత్ర మరువ లేనిది. 1922 డిసెంబర్ 27 న హైదరాబాదులో లక్ష్మణరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు కలసి ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించారు. తెలంగాణ శాసనాలు, షితాబుఖాను చరిత్ర మొదలైన గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించింది. తరువాత దీనిని లక్ష్మణరాయ పరిశోధక మండలిగా మార్చారు. 1916 కొవ్వూరులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించినవారిలో లక్ష్మణరావు ఒకడు. మొదటినుండి యావజ్జీవ సభ్యుడుగా ఉండడమే కాకుండా, కొంతకాలం దానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒకయెత్తు, విజ్ఞాన సర్వస్వం ఒక్కటీ ఒకయెత్తు. బ్రిటిష్ ఎన్సైక్లోపీడియా తరహాలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగువారికి పంచాలని, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912–13 కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకొన్నాడు. తాను ప్రధాన సంపాదకునిగానే కాదు, ప్రధాన రచయితగా కూడా పనిచేశాడు. లక్ష్మణరావే ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతివిషయాన్ని కూలంకషంగా పరిశోధించి, సమగ్రమైన స్వతంత్ర వ్యాసంగా వ్రాసేవాడు. మొదట 'అ'కారాదిగా నెలకు నూరు పేజీల చొప్పున దీనిని వెలువరించారు. రేయింబవళ్ళు శ్రమించి, మూడు సంపుటములు ప్రచురించారు. ఇందులో విజ్ఞాన శాస్త్రము, భాష, ఖగోళ శాస్త్రము, చరిత్ర, కళ వంటి వివిధ విషయాలపై ఉన్న నూరు వ్యాసాలలో ఆయన స్వయంగా 40 వ్యాసాలను కూర్చాడు. అధర్వవేదం, అద్వైతం, అభిజ్ఞాన శాకుంతలం, అలంకారాలు, అష్టాదశ మహాపురాణాలు, అట్ట బైండు, అష్టాధ్యాయి వంటి ఎన్నో వైవిధ్యమైన విషయాలపై ఆయన వ్యాసాలు వ్రాశాడు. "అ"కారంతో మూడు సంపుటాలు పూర్తిచేసిన తరువాత "ఆంధ్ర" సంపుటాన్ని తయారు చేసే పనిలో లక్ష్మణరావు రాత్రింబవళ్ళు శిలాశాసనాలు, ఇతర గ్రంథాల పరిశోధనలో గడిపాడు. ఆ సమయంలో ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉధృతమై, మదనపల్లెలో కొంతకాలం విశ్రాంతి తీసుకొని మళ్ళీ మద్రాసు వచ్చాడు. ఆంధ్ర సంపుటం వ్రాయడానికి శాసనాలు పరిశీలిస్తూనే 1923 జూలై 12 న 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు మరణించిన ఇంటిలో, అదే గదిలో లక్ష్మణరావు కూడా మరణించడం గమనార్హం.

## అంగరంగవైభవంగా నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి కి చీర సారె .



– ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి చీర సారె సమర్పించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి సతీమణి బీసీ ఇందిరమ్మ.

మన గళం బనగానపల్లి : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ప్రముఖ శ్రీ శక్తి స్వరూపిణి అయిన నందవరం చౌడేశ్వరి మాత కి చీర సారె మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాడ శుక్రవారం ఉదయం భక్తుల సందడితో మంగళ వాయిద్య ,కోలాటం, చెక్కభజనల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి సతీమణి శ్రీమతి ఇందిరమ్మ ఈ ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి చీరె సారే సమర్పించారు. ముందుగా గ్రామంలో గల శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి చీరె సారె సమర్పణతో మహోత్సవం అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు తమ ఇళ్ల నుండి అమ్మవారికి చీర సారె తీసుకవచ్చి అమ్మవారికి సమర్పించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులయ్యారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పీవీ కుమార రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ అన్నదానసత్రం, ఆర్యవైశ్య సత్రం వారు అన్నదాన వితరణ గావించారు.

## శాకాంబరీ దేవిగా కనకదుర్గ





మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు మండలం లోని గుండ్ల సింగవరం గ్రామ సమీపాన వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారు శుక్రవారం శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకుడు సుబ్బరాయుడు భవాని మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా మూడో శుక్రవారం నాడు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో భక్తులు అమ్మవారిని అలంకరణ చేయడం జరిగింది. కొలిచిన వారికి కొంగుబంగారంగా కనకదుర్గ అమ్మవారు నెలకొన్నారని అన్నారు. ఆషాడ మాసం మూడో శుక్రవారం సందర్భంగా వేకువజాము నుండి అమ్మవారికి కుంభాభిషేకం, పంచామృత అభిషేకం, మహా మంగళారతి అర్చకుడు సుబ్బరాయుడు నిర్వహించారు. శాకాంబరీ దేవిగా అలంకరింప బడిన కనకదుర్గ అమ్మవారిని చూడడానికి ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. భక్తులు అమ్మవారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రైతులు తప్పకుండా పంటల భీమా చేయాలి



– జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

మనగళం, నంద్యాల టౌన్ : జిల్లాలోని రైతులందరూ తమ పంటలకు తప్పకుండా పంటల బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ పై అగ్రికల్చర్, హార్టికల్చర్, బ్యాంకు అధికారులతో జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి పంటకు తప్పనిసరిగా పంటల బీమా చేయించాలన్నారు. పంటల బీమా చేయించడం వల్ల తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయి న రైతులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లిస్తామన్నారు. రైతులు ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. పంటల బీమాకు సంబంధించి కౌలు రైతులతో సహా పంట వేసిన ప్రతి రైతు పంటల బీమాలో చేరడానికి అర్హులన్నారు.

ఖరీఫ్, 2025 సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో రైతులు ఏ ఏ పంటలు సాగు చేశారో ఆ పంటలన్నింటికీ క్రాఫ్ ఇన్సూరెన్స్ తప్పకచేయించే విధంగా అగ్రికల్చర్, హార్టికల్చర్, అధికారులు సిబ్బంది రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. విత్తనాలు ఎరువు మందులు పంపిణీ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల నుంచి సమస్యలు రాకూడదన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ ఏడి నాగరాజు, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, అగ్రికల్చర్ ఏవోలు, ఉద్యానవన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు షూ్యరిటీ.. మోసం గ్యారెంటీ'



మనగళం, ఆదోని టౌన్ : చంద్రబాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారెంటీ అని వైసీపీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ మధు సూధన్, జిల్లా అధ్యక్షురాలు శశికళ ఎద్దేవా చేశారు. ఆదోనిలోని రోషన్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం స్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దివంగతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయినా అభివృద్ధి, సంక్షేమం శూన్యం అని విమర్శించారు. చంద్రబాబు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపారని, ఈ విషయాన్ని నాయకులు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివరించాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మోసాలను విశదీకరించాలని పిలుపు నిచ్చారు. తాము రెడ్ బుక్ కు భయపడేది లేదని, వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు మేముమీలా వ్యవహరించి ఉంటే టీడీపీలో ఎవ్వరూ ఉండేవారు కాదన్నారు. అనంతరం 'చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' పేరుతో క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్మార్టు ఫోన్ ద్వారా కూటమి ఇచ్చిన హామీలు ఎన్నీ.. ఎగ్గొట్టినవి ఎన్ని.. అనేది చూసుకునే అవకాశం ఉందని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని వారు వైసీపీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ, మండల, గ్రామాల, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుంది





– రాష్ట్ర మంత్రి టి.జి భరత్

మనగళం, కర్నూలు: రానున్న రోజుల్లో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన మై సిటీ–మై రోల్ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. కర్నూలు విద్యార్థులు అనంతపురంలో ఏర్పాటుచేసే ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికనోడ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలు వచ్చి రానున్న రోజుల్లో కర్నూలు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక ప్రజలు నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. పార్కింగ్, ఆక్రమణల విషయంలో విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

## కన్యకా పరమేశ్వరికి చీర సారే..



మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు చీర , సరే సమర్పించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవుకు పట్టణ ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పు , ఆర్యవైశ్యుల ఆడబిడ్డ అయినా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి ఆషాడమాసం సందర్భంగా మూడో శుక్రవారం అమ్మవారికి పట్టణంలోని ప్రతి ఆర్యవైశ్య కుటుంబం నుండి అమ్మవారికి చీర, సారే, వడిబియ్యం తీసుకుని వచ్చారు. ఈ చీర , సారెను స్థానిక రాములవారి దేవాలయం వద్ద నుండి మేల తాళాలతో ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్యులు అమ్మవారిశాలకు చేరుకుని అమ్మవారికి సమర్పించడం జరిగింది. చీర, సారె, ఒడిబియ్యం కార్యక్రమం సందర్భంగా అమ్మవారికి వేకువజాము నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆర్యవైశ్యులు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు,ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రటరీ తల్లం సుబ్బ నాగభూషణం, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తాళేపల్లి నాగేంద్ర కుమార్, ఆర్య వైశ్యులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# 14న కలెక్టరేట్ ఎదుట ధర్నా

మనగళం, కలెక్టరేట్: ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈనెల 14వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు యువతకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నన్ను గెలిపిస్తే ఖాళీ పోస్టులు భర్తీ చేయడంతో పాటు రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఉద్యోగాలు కల్పించని పక్షంలో నెలకి 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని హామీలు గుప్పించి గద్దెనెక్కిన బాబు యువత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న, నగర ఆఫీస్ బేరర్స్ అఖిలు, రవి, శివ, కళాఖర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "వైద్యవిద్యలో అంకితభావం ముఖ్యం"



మనగళం, కర్నూలు సిటీ: వైద్యవిద్య అన్నది కేవలం చదువుకోవడం మాత్రమే కాదని, అంకితభావంతో కూడుకున్నదని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కర్నూల్ మెడికల్ కాలేజీ సందర్శించిన ఆయన డాక్టర్ రఘునందన్ తో కలిసి వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్స్ తో కాలేజీలోని కాన్ఫరెన్స్ హాల్ యందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజ్ యందు స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. మెడికల్ కాలేజీలో అభివృద్ధికి రీసెర్చ్ కార్యక్రమాలకు ప్రతి మెడికల్ కాలేజీకి కోటి రూపాయలు కేటాయిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కాలేజీలలో అవసరమైన పారామెడికల్ కోర్సులకు ప్రతిపాదనలు పంపాలని, వెంటనే అనుమతులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని మెడికల్ కాలేజీలో విజయవంతంగా నిర్వహించామన్నారు. వైద్య కళాశాలలో సమస్యల పరిష్కారం కొరకు ఈఎంఈ హెల్త్ యూనివర్సిటీ సంయుక్తంగా కళాశాలలో రివ్యూ చేయడం ద్వారా అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి అవకాశం ఏర్పడిందని, మొదటగా ఆ కార్యక్రమాన్ని కర్నూల్లోనే శ్రీకారం చుట్టామన్నారు. మెడికల్ కాలేజీలు ఆసుపత్రిలో జరుగుతున్న డెవలప్మెంట్ గురించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆసుపత్రి సూపరిండెంట్ లు నెలకొకసారి సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ, సూపరిండెంట్ డాక్టర్ నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ విజయ ఆనంద్ బాబు, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ శ్రీరాములు, సిడిఎస్ కమిటీ సభ్యులు, ఏపీ ఎమ్ఐ డిసి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఇంటింటికీ 'గ్రీన్ డెలివరీ'.. భారత్ మరో ముందడుగు



మనగళం : కాలుష్య రహిత రవాణా దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన రెండు సంస్థలు ప్రముఖ క్లీన్ మొబిలిటీ బ్రాండ్ మోంట్రా ఎలక్ట్రిక్ గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా, ఇకపై మీ ఇంటికి చేరే వస్తువులు, సరుకులు పర్యావరణానికి హాని చేయని ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా వస్తాయి. సున్నా ఉద్గారాలతో కూడిన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో ఈ రెండు సంస్థలు చేతులు కలిపాయి. రాబోయే కాలంలో డెలివరీ సేవలను మరింత పర్యావరణ హితంగా మార్చడమే ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశ్యం. సున్నా ఉద్గారాలు వెలువరించే, కర్బన రహిత మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా మొదటి మైలు, మధ్య మైలు, చివరి మైలు డెలివరీలలో స్వచ్ఛమైన రవాణా విధానాలు విస్తరిస్తాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, మోంట్రా ఎలక్ట్రిక్ వచ్చే మూడు నెలల్లో 50 జుఎ౯ూయీూ= ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వాహనాలను (ఈ-ఎస్‌సీవీ) వినియోగంలోకి తెస్తుంది. దీనిపై ఇరు కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయి. మోంట్రా ఎలక్ట్రిక్ జుఎ౯ూయీూ=, ఈ విభాగంలోనే అత్యుత్తమ సామర్థ్యాలు కలిగి ఉంది. అత్యాధునిక సాఫ్ట్‌వేర్ ఆధారిత వాహనంగా, టెలీమ్యాటిక్స్ సొల్యూషన్స్‌తో పని చేస్తుంది. ఎక్కువ లోడ్ మోయగల సామర్థ్యం, స్మార్ట్ టెక్ ఫీచర్లు, శక్తి ఆదా చేసే ప్రత్యేకత దీని సొంతం. భారత్‌లో కర్బన రహిత, సున్నా ఉద్గారాల లాజిస్టిక్స్ సాకారం చేయాలన్న గ్రీన్ డ్రైవ్ లక్ష్యానికి ఇది పూర్తిగా సరిపోతుంది. తొలి 50 వాహనాలను దశలవారీగా ప్రవేశపెడతారు. దీని ద్వారా గ్రీన్ డ్రైవ్ టెక్ ఆధారిత ఫ్లీట్ నిర్వహణ వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ఇది రియల్-టైమ్ ట్రాకింగ్, స్మార్ట్ రూట్ ప్లానింగ్, ఏఐ-ఆధారిత పనితీరు విశ్లేషణలకు వీలు కల్పిస్తుంది."గ్రీన్ డ్రైవ్ మొబిలిటీతో చేతులు కలవడం చాలా సంతోషం. ఈ భాగస్వామ్యం భారత లాజిస్టిక్స్ వ్యవస్థలో స్వచ్ఛమైన రవాణా వాడకాన్ని వేగవంతం చేస్తుంది. జుఎ౯ూయీూ= అత్యాధునిక ఎలక్ట్రిక్ శక్తితో పని చేస్తుంది. ఆకట్టుకునే రేంజ్ అందిస్తుంది. వివిధ విభాగాల వ్యాప్తంగా ఆధునిక రవాణా అవసరాలకు పూర్తిగా సరిపోతుంది. కాలుష్య రహిత భవిష్యత్తు సాధించాలన్న మా ఉమ్మడి లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా గ్రీన్ డ్రైవ్‌తో కలిసి పని చేయడం సంతోషం" అని వీతీ. సజు నాయర్ తెలిపారు. భారత్ పర్యావరణహిత మొబిలిటీకి మారుతున్న క్రమంలో, ఎప్పటికప్పుడు మారిపోయే వ్యాపార సంస్థల అవసరాలకు అనుగుణంగా అధునాతనమైన, పర్యావరణహితమైన, సమర్థవంతమైన మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా కమర్షియల్ ఈవీ వ్యవస్థను పునర్నిర్వచించేందుకు మోంట్రా ఎలక్ట్రిక్, గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ భాగస్వామ్యం దోహదపడుతుంది. ఇది పరిశుభ్రమైన వాతావరణం, సమర్థవంతమైన డెలివరీ సేవలతో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పిస్తుంది.

# ప్రముఖ సంస్థకు రూ.12,760 కోట్ల ప్రాఫిట్..

మనగళం, సాధారణంగా ఏదైనా కంపెనీకి లాభాలు వస్తే ఉద్యోగులకు బోనస్ లేదా హైక్ ఇవ్వడం చూస్తుంటాం. కానీ ప్రముఖ టెక్ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారీ లాభాలను ఆర్జించినప్పటికీ, ఉద్యోగులకు మాత్రం ప్రస్తుతం హైక్ ఇవ్వడం లేదని తెలిపింది. ఈ విషయాన్ని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ జులై 11న ప్రకటించారు. ఇది తెలిసిన ఈ సంస్థ ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



మనగళం, ఎమ్మిగనూరు: ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని లక్ష్మీ నగర్ లో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమది మంచి ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం కంటే వంద రెట్లు మంచిగా తమ పాలన ఉందన్నారు. మంచి పనులు ఇలాగే జరగాలంటే తమ ఎన్డీఏ ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు ఇలాగే కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలందరి ఆశీస్సులు ఉంటేనే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. వైసీపీ నేతలకు విషప్రచారం చేయడం తప్ప ఇంకేమీ పని ఉండదన్నారు. ఇంట్లో తల్లికి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. తమ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అభివృద్ధి గురించే ఆలోచిస్తారన్నారు. ఇటీవల ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నిర్వహించిన సర్వేలో పరిశ్రమల ఏర్పాటుకు, వ్యాపారాల నిర్వహణకు అత్యంత అనుకూల వాతావరణం ఉన్న రాష్ట్రాల్లో ఏపీకి 4వ స్థానం వచ్చిందని గుర్తు చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.

# మంత్రి, ఎంపీలను కలిసిన కమిషనర్

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా పి.విశ్వనాథ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# చైనాలోకి 'డెక్కన్' రైస్ ప్రవేశం

మనగళం : డెక్కన్ బ్రాండ్ పేరుతో రైస్ ఎగుమతుల్లో ఉన్న డెక్కన్ గ్రెయింజ్ ఇండియా తాజాగా చైనాలోకి అడుగుపెట్టినట్టు ప్రకటించింది. ఇప్పటికే స్వీడన్, బ్రిటన్, జర్మనీ, ఐర్లాండ్, లండన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఈయూ, టర్కీలో 30 రకాల భారతీయ రైస్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. ఈ స్థాయిలో విదేశీ గడ్డపై విస్తరించిన ఏకైక దక్షిణ భారత బ్రాండ్‌గా స్థానం సంపాదించామని డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోలా తెలిపారు. బియ్యం ఉత్పత్తిలో భారత్ తర్వాత ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిన చైనాలో కంపెనీ ప్రవేశించడవం కీలక మైలురాయిగా అభివర్ణించారు. యూఎస్ మార్కెట్లో నాన్ బాస్మతి రైస్ విభాగంలో డెక్కన్ ఫుడ్స్ నంబర్ వన్ స్థానం కైవసం చేసుకున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల్లోని వేలాది మంది రైతుల నుంచి నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు వివరించారు. దశాబ్దంన్నర ప్రయాణంలో కంపెనీ 7 కోట్లకుపైగా బ్యాగ్స్‌ను విదేశాల్లో విక్రయిం చామన్నారు. 2026 ప్రారంభంలో డెక్కన్ గ్రెయింజ్ భారత్‌లోనూ విక్రయాలను ప్రారంభించనుందని కిరణ్ కుమార్ తెలిపారు.




# బంగారం కొనాలనుకునే వారికి షాక్.. పెరిగిన బంగారం ధరలు..



మనగళం, బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి షాకిస్తున్నాయి. ఓ రోజు తగ్గి.. మూడు రోజులు పెరుగుతున్నాయి. గత నెలలో 94 వేల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఇప్పుడు 98 వేల దగ్గర ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ ధర 3300 డాలర్లు పైనే ఉంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే.. ఈ సంవత్సరం బంగారం ధరలు 37.63 శాతం పెరిగాయి. గత 28 రోజుల పరిస్థితి చూసుకుంటే.. బంగారం ధరలు 70 శాతం పెరిగాయి.

బంగారం ధరలు ఇలా..

హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,200 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,400 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 73,800 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,410 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,210 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 73,810 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (11.07.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# ఊయల సేవ



మనగళం శ్రీశైలం : లోకక (11.07.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# శ్రీశైల గిరిప్రదక్షిణ



మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 10.07.2025) పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది. ఈ రోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో. భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

# మధ్యవర్తిత్వంపై వన్ కే ర్యాలీ

మనగళం, కర్నూలు సిటీ: సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి శుక్రవారం మధ్యవర్తిత్వంపై వన్ కే ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కర్నూలు న్యాయ సేవా సదన్ జిల్లా కోర్ట్ ప్రాంగణం నుండి కొండారెడ్డి బురుజు వరకు సాగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజలకు మీడియేషన్ వలన కలిగే లాభాలు తెలిపారు. అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ ర్యాలీ లో న్యాయవాదులు నాగశేషయ్య, యూ. వి. లక్ష్మి, ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. శ్రీహరి, న్యాయవాదులు, ట్రైని న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్, పోలీసులు పాల్గొన్నారు.



## తొమ్మిది సినిమాల నుంచి తీసేశారు



మనగళం, విద్యా బాలన్.. లెజెండరీ స్టేటస్ తెచ్చుకున్న బాలీవుడ్ కథానాయికగా. ఐతే తన పేరు చూస్తే ఆమె తమిళ అమ్మాయి అని అర్థమైపోతుంది. విద్య ఆహార్యం చూసినా దక్షిణాది లుక్ స్పష్టంగా కనిపిస్తుంది. కానీ ఆమె పుట్టి పెరిగింది ముంబయే కావడంతో అక్కడే సినిమాల్లో ప్రయత్నం చేసింది. స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఐతే సౌత్ సినిమాలకు సూటయ్యే కథానాయిక అయినప్పటికీ ఆమె ఇక్కడ పెద్దగా సినిమాలు చేయలేదు. తెలుగులో నందమూరి బాలకృష్ణతో 'యన్.టి.ఆర్', తమిళంలో అజిత్‌తో 'నీర్కొండ పార్వై' లాంటి సినిమాల్లో మాత్రమే కనిపించింది. అది కూడా కెరీర్లో లేటు వయసులో ఆమె ఇక్కడ ఈ చిత్రాలు చేసింది. ఐతే తనకు దక్షిణాది సినిమాల్లో నటించకూడదనేమీ లేదని.. కెరీర్లో ప్రైమ్‌లో ఉండగానే ఇక్కడ అవకాశాల కోసం ప్రయత్నించానని.. కానీ తాను ఖరారైన సినిమాలన్నింటి నుంచి ఒకేసారి తనను తీసేశారని విద్య తాజాగా వెల్లడించింది. గతంలో మోహన్ లాల్‌కు జోడీగా తాను ఒక మలయాళ సినిమాకు సంతకం చేశానని.. కొన్ని రోజులు చిత్రీకరణ కూడా జరిగిందని.. కానీ ఏవో కారణాలతో సినిమా మధ్యలో ఆగిపోయిందని విద్య చెప్పింది. ఐతే ఆ సినిమా ఆగిపోవడానికి తనే కారణం అని, తాను ఐరెన్ లెగ్ అని ప్రచారం చేశారని.. దీని వల్ల తాను అప్పటికే సంతకం చేసిన తొమ్మిది దక్షిణాది చిత్రాల నుంచి తనను తప్పించారని విద్య వెల్లడించింది.

## బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్



మనగళం, హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు. టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది. ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.

## రాజమౌళి మాత్రమే ఇలా చేయగలరు



మనగళం, బాహుబలి టెన్త్ యానివర్సరిని పురస్కరించుకుని ఇవాళ రీ రిలీజ్ అనౌన్స్ మెంట్ ఇచ్చారు. అయితే రెండు భాగాలను కలిపి ది ఎపిక్ పేరుతో విడుదల చేయనుండటం అంచనాలను ఎక్కడికో తీసుకెళ్తోంది. ఆరు గంటలకు దగ్గరగా ఉన్న కంటెంట్ ని మూడు గంటలకు కుదించడం అనేది పెద్ద సవాల్. పైగా బాహుబలి ది బిగినింగ్, ది కంక్లూజన్ లో అవసరం లేని ఎపిసోడ్లు, అక్కర్లేని పాటలు పెద్దగా ఉండవు. ఒకవేళ రెండు మూడు అనిపించినా మహా అయితే వాటి నిడివి అరగంటలోపే ఉంటుంది. అలాంటిది ఇప్పుడు సగానికి పైగా లెన్త్ కి కోత వేసి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వడమంటే ఆషామాషి కాదు. రాజమౌళి ప్రస్తుతం ఈ స్పెషల్ వెర్షన్ కోసమే ఒక ఎడిటింగ్ టీమ్ ని పురమాయించారట. అవసరమైన సన్నివేశాలు తీసేయకుండా, అభిమానుల నుంచి కంప్లయింట్ రాకుండా కొత్త బాహుబలి చూస్తున్న ఫీలింగ్ కలిగేలా ఏమేం చేయాలో పూర్తి ఇన్ పుట్స్ ఇస్తూ, క్రమం తప్పకుండా ప్రోగ్రెస్ ని చెక్ చేసుకునే పనిలో ఉన్నారట. మహేష్ బాబు 29 షూటింగ్ కి బ్రేక్ దొరికినప్పుడంతా బాహుబలి ది ఎపిక్ పనులు చూసుకుంటున్నారని తెలిసింది. అక్టోబర్ 31 డేట్ ఇచ్చేశారు కాబట్టి సెప్టెంబర్ లోగా పని పూర్తి చేసుకుని, ఫైనల్ కాపీ చెక్ చేసుకుని సెన్సార్ కు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా ఒక కొత్త సినిమా తీయడంతో సమానం. ఒకవేళ బాహుబలి ది ఎపిక్ కనక బాక్సాఫీస్ దగ్గర వర్కౌట్ అయితే దీన్ని పెద్ద ఎత్తున వరల్డ్ మార్కెట్ లో రిలీజ్ చేసే ప్లానింగ్ ఉందట. ముఖ్యంగా ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి సినిమాలకు జపాన్, చైనా లాంటి దేశాల్లో డిమాండ్ పెరిగింది. మన దగ్గర జరగలేదు కానీ అక్కడ ట్రిపులార్ డివిడిలు, బ్లూరే డిస్కులు విడుదల చేసేంత క్రేజ్ నెలకొంది. ఇప్పుడు బాహుబలి ది ఎపిక్ కొత్తగా వాళ్ళను మెప్పిస్తే మళ్ళీ కనకవర్షం ఖాయం. ఇప్పుడీ సింగల్ పార్ట్ కోసం ప్రత్యేక మార్కెటింగ్ ప్లాన్ సిద్ధమవుతోందట. ప్రభాస్, అనుష్క, రానాతో పాటు మెయిన్ క్యాస్టింగ్ అందరితో ప్యాన్ ఇండియా ప్రమోషన్లు చేసే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని టాక్.


## వన్డే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మ ఔట్..?



మనగళం, ప్రస్తుతం భారత జట్టుకు మూడు వేర్వేరు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ఉన్నారు – రోహిత్ శర్మ (వన్డే), సూర్యకుమార్ యాదవ్ (టీ20), శుభమన్ గిల్ (టెస్ట్). అయితే, బీసీసీఐ మూడు వేర్వేరు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను కలిగి ఉండటాన్ని కోరుకోవడం లేదని తెలుస్తోంది. 2027లో జరగనున్న వన్డే ప్రపంచ కప్ నాటికి రోహిత్ శర్మ వయసు 40కి చేరుకుంటుంది. భారత క్రికెట్‌లో కెప్టెన్సీ మార్పుల గురించి ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. తాజాగా, వన్డే క్రికెట్‌లో రోహిత్ శర్మ స్థానంలో యువ ఆటగాడు శుభమన్ గిల్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని మీడియాలో విస్తృతమైన నివేదికలు వస్తున్నాయి. రోహిత్ శర్మ టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుంచి తప్పుకున్న నేపథ్యంలో, వన్డే కెప్టెన్సీ భవిష్యత్తుపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనే ఉత్సుకత నెలకొంది. ప్రస్తుతం భారత జట్టుకు మూడు వేర్వేరు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ఉన్నారు – రోహిత్ శర్మ (వన్డే), సూర్యకుమార్ యాదవ్ (టీ20), శుభమన్ గిల్ (టెస్ట్). అయితే, బీసీసీఐ మూడు వేర్వేరు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను కలిగి ఉండటాన్ని కోరుకోవడం లేదని తెలుస్తోంది. 2027లో జరగనున్న వన్డే ప్రపంచ కప్ నాటికి రోహిత్ శర్మ వయసు 40కి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో అతని ఫిట్‌నెస్, ఫామ్ గురించి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, శుభమన్ గిల్ యువ ఆటగాడు కావడంతో పాటు, టెస్ట్ కెప్టెన్‌గా కూడా తన నాయకత్వ పటిమను నిరూపించుకుంటున్నాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతని కెప్టెన్సీని మాజీ కోచ్ రవిశాస్త్రి వంటి దిగ్గజాలు సైతం ప్రశంసించారు. శుభమన్ గిల్ ఇటీవల టెస్ట్ కెప్టెన్‌గా అరంగేట్రం చేసి, ఇంగ్లండ్‌పై అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. బ్యాటింగ్‌లో రాణిస్తూనే, తన నాయకత్వ పటిమతో జట్టును విజయపథంలో నడిపించాడు. ముఖ్యంగా ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతని కెప్టెన్సీ, డబుల్ సెంచరీ చేసి జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. ఇది అతనికి టెస్ట్, వన్డేలలో డబుల్ సెంచరీ సాధించిన ఐదో ఆటగాడిగా, అలాగే పిన్న వయస్కుడిగా రికార్డుల్లో నిలిచింది. ఈ ప్రదర్శనలు అతనిని భవిష్యత్ భారత క్రికెట్ కెప్టెన్‌గా పరిగణించడానికి బలమైన కారణాలుగా నిలుస్తున్నాయి. శుభమన్ గిల్‌ను వన్డే కెప్టెన్‌గా ఎప్పుడు నియమిస్తారనేది ఇంకా స్పష్టంగా తెలియదు. 2026 ఫిబ్రవరిలో జరగనున్న స్వదేశంలో టీ20 ప్రపంచ కప్‌నకు ముందు జట్టులో ఆటగాళ్ల వర్క్‌లోడ్, గిల్ ప్రదర్శనను బట్టి బీసీసీఐ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాబోయే బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ సిరీస్‌లలో గిల్ ఆటతీరు, నాయకత్వం కీలకం కానున్నాయి. మొత్తంగా, శుభమన్ గిల్ నాయకత్వ లక్షణాలు, అతని ప్రస్తుత ఫామ్, మరియు రోహిత్ శర్మ వయసు దృష్ట్యా, వన్డే కెప్టెన్సీలో మార్పులు జరిగే అవకాశం ఉందని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. అయితే, బీసీసీఐ అధికారిక ప్రకటన వెలువడే వరకు వేచి చూడాలి. ఈ పరిణామాలు భారత క్రికెట్ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి.

## లైవ్ మ్యాచ్‌లో రవిశాస్త్రి సంచలన వ్యాఖ్యలు ?

మనగళం, భారత క్రికెట్ చరిత్రలో ఎన్నో సంచలనాలకు కేంద్రబిందువైన రవిశాస్త్రి మరోసారి వార్తల్లో నిలిచారు. ఇంగ్లండ్‌తో లార్డ్స్ టెస్ట్ సందర్భంగా లైవ్ టీవీలో ఒక భారత క్రికెటర్‌ను 'జోకర్' అని సంబోధించడం క్రీడా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. శాస్త్రి వ్యాఖ్యలు సరదాగా అన్నారా లేక నిజంగానే ఆ క్రికెటర్ ప్రవర్తనపై విసుగు చెందారా అనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న 3వ టెస్ట్ రెండో రోజు మరికొద్ది గంటల్లో మొదలుకానుంది. తొలి రోజు ఆతిథ్య జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సంగతి తెలిసిందే. రోజు ముగిసే వరకు 4 వికెట్లు కోల్పోయి 251 పరుగులు చేసింది. అయితే తొలి రోజు ఆటలో ఎన్నో సరదా విషయాలు చోటు చేసుకున్నాయి. వీటిలో సిరాజ్, గిల్ ఇంగ్లండ్ అనుసరించే బ్యాటింగ్ వ్యూహంపై కామెంట్స్ చేయడం లాంటివి ఉన్నాయి. ఇదే సమయంలో రవిశాస్త్రి చేసిన కొన్ని వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తున్నాయి. భారత పేసర్లలో ఒకరిని 'జోకర్' అని పిలిచిన రవిశాస్త్రి.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ ఓలీ పోప్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మొహమ్మద్ సిరాజ్ అతని వైపు దూసుకుపోవడంతో రవి శాస్త్రి సంభాషణ ప్రారంభమైంది. బంతి అతని కుడి ప్యాడ్, కాలు మధ్య ఇరుక్కుపోవడంతో, వికెట్ పడే అవకాశాన్ని గ్రహించిన సిరాజ్, బ్యాట్స్‌మన్ వైపు పరిగెత్తాడు. కానీ పోప్, ఈ సందర్భాన్ని గమనించి, బంతిని తీసుకొని నేలపై ఉంచాడు. "సిరాజ్ చాలా మంచి వ్యక్తిత్వం ఉన్నవాడు నేరుగా బ్యాట్స్‌మన్ వైపు పరుగెత్తాడు" అంటూ చెప్పుకొచ్చాడు. ఈ సమయంలో రవిశాస్త్రి తోటి వ్యాఖ్యాత మైఖేల్ అథర్టన్, డ్రెస్సింగ్ రూమ్‌లో సిరాజ్ ఎలా ఉంటాడని అడిగాడు. ఈ ప్రశ్నకు రవి శాస్త్రి సమాధానం చెబుతూ.. "ఓహ్, అతను జోకర్" అంటూ బాంబే పేల్చాడు. అంటే రవిశాస్త్రి ఉద్యేశంలో సిరాజ్ ఎన్నో జోకులు వేస్తూ, డ్రెస్సింగ్ రూం వాతావరణాన్ని సరదాగా మార్చేస్తుంటాడనే అర్థంలో చెప్పాడన్నమాట. ప్రతి జట్టుకు డ్రెస్సింగ్ రూమ్‌లో మానసిక స్థితిని మెరుగుపరిచే ఒక పాత్ర అవసరం. ఇలాంటి పాత్రకు సిరాజ్ కచ్చితంగా సరిపోతాడు. తన తోటి ఆటగాళ్లను జోకులతో నవ్విస్తూ, మైదానంలో మాత్రం సీరియస్‌గా బౌలింగ్ చేస్తూ వాతావరణాన్ని మార్చేస్తాడు. "సిరాజ్, పంత్ ఇద్దరూ ఒకలాంటి వారే. అయితే, సిరాజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి పొందినా డ్రెస్సింగ్ రూంలో మాత్రం నవ్వులు పూయిస్తూనే ఉంటాడని రవి శాస్త్రి తెలిపాడు. ఆండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ కోసం జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని శాస్త్రి ప్రశంసించాడు. లీడ్స్‌లో జరిగిన ఓపెనర్ మ్యాచ్‌లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసిన సిరాజ్, ఎడ్జ్‌బాస్టన్‌లో జస్ప్రీత్



బుమ్రా లేకపోవడంతో తన ఆటతీరును మెరుగుపరుచుకున్నాడు. ఆరు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ 6/70 భారత్‌కు భారీ ఆధిక్యాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించింది.

## పాక్ జట్టును ఐసీయూ పంపిన వన్డే ఆణిముత్యం..

మనగళం, వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ అరుదైన ప్రపంచ రికార్డును 32 సంవత్సరాలుగా ప్రపంచంలోని ఏ బౌలర్ కూడా బద్దలు కొట్టలేదు. జస్ప్రీత్ బుమ్రా వంటి ప్రపంచ స్థాయి బౌలర్ కూడా ఈ అరుదైన రికార్డును బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. క్రికెట్ ప్రపంచంలో అసాధ్యం అంటూ ఏం లేదు. కానీ, కొన్ని రికార్డులు చాలా అరుదుగా వస్తుంటాయి. వీటిని అంత తేలికగా నమ్మలేం. అలాంటి ఒక ప్రపంచ రికార్డు వెస్టిండీస్ గొప్ప ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ ఫిల్ సిమ్మన్స్ పేరిట నమోదైంది. 1992 డిసెంబర్ 17న సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఫిల్ సిమ్మన్స్ ఆర్థిక బౌలింగ్‌లో ప్రపంచ రికార్డు సృష్టించాడు. అది చరిత్రలో నమోదైంది. వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో ఫిల్ సిమ్మన్స్ చేసిన ఈ అరుదైన ప్రపంచ రికార్డును దాదాపు 33 సంవత్సరాలుగా ప్రపంచంలోని ఏ బౌలర్ కూడా బద్దలు కొట్టలేదు. నేటి కాలంలో, జస్ప్రీత్ బుమ్రా వంటి ప్రపంచ స్థాయి బౌలర్ కూడా ఈ అరుదైన రికార్డును బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. ఈ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన ఇప్పటికీ ఒక వన్డే మ్యాచ్‌లో పూర్తి 10 ఓవర్లు వేసిన బౌలర్లలో అత్యంత పొదుపైన స్పెల్‌గా రికార్డుల్లో ఉంది. ఆ మ్యాచ్‌లో, సిమ్మన్స్ తన 10 ఓవర్ల కోటాలో కేవలం 3 పరుగులు మాత్రమే ఇచ్చి, పాకిస్థాన్ కీలకమైన 4 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 8 మెయిడెన్ ఓవర్లు ఉండటం విశేషం. ఇది అతని అసాధారణ నియంత్రణకు నిదర్శనం. 0.30 ఎకానమీ రేటుతో, సిమ్మన్స్ పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. పరుగులు రాబట్టడంలో వారిని తీవ్రంగా నిరోధించాడు. వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్ చేసి పాకిస్థాన్‌కు ఒక సాధారణ లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ, సిమ్మన్స్ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించింది. అతను బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ, పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అతని ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్, వికెట్లు పడగొట్టే సామర్థ్యం వెస్టిండీస్‌కు మ్యాచ్‌ను అనుకూలంగా మార్చింది. వన్డే చరిత్రలో అత్యంత పొదుపుగా ఆడిన ఆట సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగింది. బెన్సన్ అండ్ హెడ్జెస్ వరల్డ్ సిరీస్‌లో భాగంగా జరిగిన ఈ కీలకమైన మ్యాచ్‌లో వెస్టిండీస్ పాకిస్థాన్‌ను 133 పరుగుల తేడాతో ఓడించింది. ఫిల్



సిమ్మన్స్ తన ప్రాణాంతక బౌలింగ్ గణాంకాలకు (10–8–3–4) 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. ఈ మ్యాచ్‌లో ఫిల్ సిమ్మన్స్ ఆమిర్ సోహైల్ (6), ఆసిఫ్ ముజ్తాబా (1), సలీం మాలిక్ (0), జావేద్ మియాందాద్ (2)లను పెవిలియన్‌కు పంపాడు. వెస్టిండీస్ ముందుగా బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 9 వికెట్లకు 214 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, పాకిస్తాన్ జట్టు 48 ఓవర్లలో 81 పరుగులకు ఆలౌట్ అయింది.


Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.

PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310